# నిజం
దృష్టి తెలుగు న్యూస్

TG/TEL/25/A3731








సంపుటి:-03 | సంచిక:-137 | పేజీలు:-4 | శుక్రవారం 20-02-2026


## ప్రపంచంలో మరే దేశానికీ సాధ్యం కాని పని భారత్ చేసి చూపించింది

యూపీఐ వ్యవస్థపై ఫ్రాన్స్ అధ్యక్షుడి ప్రశంసల జల్లు

140 కోట్ల మంది పౌరులకు డిజిటల్ గుర్తింపు కల్పించిందని వ్యాఖ్య

జైపూర్ లో ప్రధాని మోదీతో యూపీఐ అనుభవాన్ని ప్రస్తావించిన మాక్రాన్



భారతదేశానికి చెందిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) వ్యవస్థను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కొనియాడారు. 140 కోట్ల మంది పౌరులకు డిజిటల్ గుర్తింపును కల్పిస్తూ భారత్ నిర్మించిన మిగతా 2లో

## భారత్‌కు వచ్చిన ప్రతిసారి మార్పు చూసి ఆశ్చర్యపోతున్నా

భారత్‌లో వేగవంతమైన మార్పును చూస్తున్నానన్న సుందర్ పిచాయ్

విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడినన్న సుందర్ పిచాయ్

ఇప్పుడు అదే విశాఖలో గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోందని వెల్లడి



తాను భారతదేశంలో సందర్శించిన ప్రతిసారి, వేగవంతమైన మార్పును చూసి ఆశ్చర్యపోతున్నానని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ అన్నారు. తన తాజా భారత సందర్శన కూడా అందుకు భిన్నమేమీ కాదని, మిగతా 2లో

## ఇండియా కూటమి విచ్ఛిన్నమవుతోందని 'సామ్నా' కథనం చెబుతోంది

ఇండియా కూటమిలో చీలిక మొదలైంది.. తెలంగాణ బీజేపీ నేత రామచంద్రరావు

ఇండియా కూటమిలో నాయకత్వ మార్పు గురించి సామ్నాలో కథనం వచ్చిందన్న రాంచందర్ రావు

కూటమిలోని చిన్న పార్టీలు కూడా నాయకత్వ మార్పును కోరుతున్నాయని వ్యాఖ్య

పశ్చిమ బెంగాల్, తమిళనాడులో కూడా ఎన్డీయే గెలుస్తుందని ధీమా



ఇండియా కూటమిలో నాయకత్వ మార్పుపై 'సామ్నా' పత్రికలో వచ్చిన కథనం ఆ కూటమి విచ్ఛిన్నమవుతుందని అనడానికి నిదర్శనమని తెలంగాణ బీజేపీ నేత రామచంద్రరావు అన్నారు. ఉదయం ఆయన జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే వంటి చిన్న పార్టీలు సైతం కూటమి నాయకత్వ మార్పును కోరుతుండటం చూస్తుంటే, ప్రస్తుత నాయకత్వంపై భాగస్వామ్య పక్షాలకు నమ్మకం పోయిందని విషయం క్లియర్‌గా అర్థం అవుతోందని మిగతా 2లో

మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా విజయం సాధించి మేయర్, డిప్యూటీ మేయర్లు/ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైనవారికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సైతం స్పష్టతనిచ్చారు.

మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో అమలు చేస్తున్న పథకాలు, కేంద్ర ప్రభుత్వ స్కీములు, విధులు, నిధుల వినియోగం గురించి అవగాహన కల్పించనున్నారు.

దీంతోపాటు వారు నిర్వహించాల్సిన విధుల గురించి అవగాహన కల్పించనున్నారు

శిక్షణకు సంబంధించిన సిలబస్‌ను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్(ఎన్ఐయూఎం) ఆధ్వర్యంలో రూపొందిస్తున్నట్లు తెలిసింది.

మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్లకు ఇప్పటికే దశలవారీగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహనతోపాటు చేపట్టాలన్సిన జాగ్రత్తలు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు

## ఈ నెల 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

మేయర్లు, ఛైర్మన్లకు మార్చిలో శిక్షణ

23వ తేదీన మంత్రివర్గ సమావేశం

10 నుంచి 15 రోజుల పాటు బడ్జెట్ సమావేశాలు

మొదటి రోజు గవర్నర్ ప్రసంగం




23వ తేదీన మంత్రివర్గ సమావేశం అనంతరం బడ్జెట్ సమావేశాల తేదీని ప్రకటించనున్నారు. పది నుంచి పదిహేను రోజుల పాటు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా విజయం సాధించి మేయర్, డిప్యూటీ మేయర్లు/ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైనవారికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సైతం స్పష్టతనిచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మిగతా 2లో

## మున్సిపల్ శాఖ మంత్రిగా రేవంత్ ఫెయిల్



- మున్సిపల్ శాఖ మంత్రిగా సీఎం ఫెయిల్ అయ్యారని అసెంబ్లీ బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద అన్నారు.
- స్వయంగా సీఎం రోడ్ల పైకి వస్తానని అంటున్నారని.. కానీ, ప్రజలకు ఏం అవసరమో గుర్తించడంలో ఘోరంగా విఫలం అయ్యారని పేర్కొన్నారు.
- తనే రాజు తనే మంత్రి అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రజల అవసరాలు తీర్చడంలో రాజుగా, మంత్రిగా ఎందుకు సక్సెస్ కాలేకపోయారని ప్రశ్నించారు.

మున్సిపల్ శాఖ మంత్రిగా సీఎం ఫెయిల్ అయ్యారని అసెంబ్లీ బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద అన్నారు. ఆయన తెలంగాణ భవన్‌లో మిగతా 2లో

## మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తా

పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుంది

నర్సులకు కనీస వేతనం రూ.20వేలు అమలు చేయాలి: కల్వకుంట్ల కవిత

కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు, ఎక్కడి నుంచి పోటీ చేస్తానంటే..: కవిత కీలక ప్రకటన

పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టీకరణ

సిద్దిపేట లేదా బోధన్ నుంచి పోటీ చేస్తానని కవిత వెల్లడి



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నామని, మే నెల మొదటి వారంలో మిగతా 2లో

## ఏఐ మనల్ని కాదు.. మనం ఏఐని శాసించాలి

ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్: మోదీ

భారత్-ఈయూ సంబంధాలు మరింత బలోపేతం

ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటన

స్పెయిన్, ఫిన్‌లాండ్, సెర్బియా, ఎస్తోనియా, కజకిస్తాన్, క్రొయేషియా అధినేతలతో సమావేశం

కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చ



ఏఐ విజన్‌తో పాటు, సామాజిక బాధ్యత కూడా చాలా ముఖ్యం అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారత్ మండపంలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026ను ఆయన ప్రారంభించారు. మిగతా 2లో

## విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం




- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టండి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ రంగాల వృద్ధికి మిగతా 2లో

## దానం నాగేందర్ పై అనర్హత వేటు పడటం ఖాయం




- పార్టీ ఫిరాయించిన దానంపై వేటు పడటం ఖాయమన్న కౌశిక్ రెడ్డి
- అన్ని ఆధారాలను స్పీకర్ కు అందించామని వెల్లడి
- ఖైరతాబాద్ కు ఉపఎన్నిక వస్తుందని వ్యాఖ్య
- దానం నాగేందర్ పార్టీ మారారని నిరూపించే అన్ని ఆధారాలను స్పీకర్ కు తాము అందజేశామని తెలిపారు.

బీఆర్ఎస్ తరపున గెలుపొంది పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ మిగతా 2లో

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్ అని ఆరోపణ

అధికార పార్టీకి కొందరు పోలీసులు తొత్తులుగా మారారని విమర్శ

సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు.

మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు.

కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు.

ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు.

"క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది.


## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది

కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా పోలీసు యంత్రాంగం

అరెస్ట్‌లతో గొంతు నొక్కలేరు

దళిత కౌన్సిలర్‌పై దాడి దుర్మార్గం

"క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు.




బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2లో

## గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు అడ్డుకునేందుకు సోనియా, రాహుల్ కుట్రలు




- అంతర్జాతీయ వాణిజ్య రవాణా కోసం కేంద్రం రూ. 80 వేల కోట్లతో గ్రేట్ నికోబార్ మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు చేపడితే ముందుకు వెళ్ళకుండా అంతర్జాతీయ కుట్రదారులతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలు చేతులు కలిపారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు

అంతర్జాతీయ వాణిజ్య రవాణా కోసం కేంద్రం రూ. 80 వేల కోట్లతో గ్రేట్ నికోబార్ మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు చేపడితే ముందుకు వెళ్ళకుండా అంతర్జాతీయ కుట్రదారులతో మిగతా 2లో

## ప్రపంచంలో మరే దేశానికీ సాధ్యం కాని పని భారత్ చేసి చూపించింది

ఈ వ్యవస్థను ప్రపంచంలో మరే దేశమూ సాధించలేకపోయిందని ఆయన ప్రశంసించారు. 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో బుధవారం మాక్రాన్ మాట్లాడుతూ, సాంకేతికత సామాన్యుల జీవితాలను ఎలా మార్చివేసిందో వివరించారు.మాక్రాన్ తన ప్రసంగంలో ముంబై వీధి వ్యాపారితో తన వ్యక్తిగత అనుభవాన్ని ప్రస్తావించారు. "పదేళ్ల క్రితం ముంబైలోని ఒక వీధి వ్యాపారికి బ్యాంక్ ఖాతా తెరవడానికి చిరునామా లేదు, సరైన పత్రాలు లేవు. కానీ ఈ రోజు, అదే వ్యాపారి తన ఫోన్ ద్వారా దేశంలో ఎవరి నుంచైనా తక్షణమే, ఉచితంగా నగదును స్వీకరించగలుగుతున్నారు'' అని మాక్రాన్ పేర్కొన్నారు. 140 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపును అందించడం ద్వారా భారత్ అద్భుతం సృష్టించిందని ఆయన కొనియాడారు. 2024లో మాక్రాన్ భారత్ లో పర్యటించినప్పుడు ప్రధాని మోదీతో కలిసి జైపూర్‌లోని హవా మహల్ సమీపంలో కుల్హాద్ టీ తాగారు. అప్పుడు ప్రధాని మోదీ తన మొబైల్ ఫోన్ ద్వారా బిల్లు చెల్లించడం చూసి మాక్రాన్ ఆశ్చర్యపోయారు. యూపీఐ వ్యవస్థ పనితీరు గురించి మోదీ ఆయనకు వివరించారు.ఫ్రాన్స్‌లో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని ప్రధాని మోదీ 2023 జూలైలో ప్రకటించారు. 2024 ఫిబ్రవరిలో భారత్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను స్వీకరించిన తొలి యూరోపియన్ దేశంగా ఫ్రాన్స్ నిలిచింది. ఎన్ పీసీఐ ఇంటర్నేషనల్ మరియు ఫ్రాన్స్‌కు చెందిన 'లైరా' సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో ఫ్రాన్స్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యూపీఐ చెల్లింపులు ప్రారంభమయ్యాయి.దీనివల్ల ఫ్రాన్స్‌కు వెళ్లే భారతీయ పర్యాటకులు, విద్యార్థులు తమ వద్ద ఉన్న యూపీఐ యాప్స్ ద్వారా సులభంగా చెల్లింపులు చేయగలుగుతున్నారు. భారతదేశం నిర్మించిన ఈ డిజిటల్ మౌలిక సదుపాయాలు ఇప్పుడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని మాక్రాన్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

## భారత్‌కు వచ్చిన ప్రతిసారి మార్పు చూసి ఆశ్చర్యపోతున్నా

భారత్‌లో మార్పుల వేగం చూస్తున్నానని అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో ఆయన మాట్లాడుతూ, కొత్త ఆవిష్కరణలు ఆర్థిక ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయని అన్నారు.తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖపట్నం మీదుగా వెళ్లేవాడినని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అదే విశాఖలో గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోందని అన్నారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న ఏఐ హబ్‌లో కంప్యూట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సబ్ సీ కేబుల్ గేట్ వే ఉంటాయని తెలిపారు. ఇది భారతదేశంలో ఉద్యోగాలను సృష్టించడంతో పాటు 'ఏఐ' సాంకేతికతను విస్తరిస్తుందని అన్నారు. భారతదేశం సాంకేతికత, డిజిటల్ మౌలిక సదుపాయాలలో ఎంతటి పురోగతి సాధించిందో దీనిని బట్టి అర్థమవుతోందని వెల్లడవుతోందని అన్నారు.ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ అన్నారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోందని అన్నారు. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయని తెలిపారు. భారతదేశాన్ని ఏఐ కేంద్రంగా ప్రధానమంత్రి తీర్చిదిద్దుతున్నారని కితాబునిచ్చారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఏఐ కృత్రిమమేమీ కాదని వాస్తవికమైనదని గుర్తించాలని అన్నారు.

## మున్సిపల్ శాఖ మంత్రిగా రేవంత్ ఫెయిల్

మీడియాతో మాట్లాడారు.స్వయంగా సీఎం రోడ్ల పైకి వస్తానని అంటున్నారని.. కానీ, ప్రజలకు ఏం అవసరమో గుర్తించడంలో ఘోరంగా విఫలం అయ్యారని పేర్కొన్నారు. తనే రాజు తనే మంత్రి అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రజల అవసరాలు తీర్చడంలో రాజుగా, మంత్రిగా ఎందుకు సక్సెస్ కాలేకపోయారని ప్రశ్నించారు. రెండేళ్ల పాలనలో హైదరాబాద్ నగరంలో ఒక్కపని కూడా చేయలేదని ఆరోపించారు.సెకండ్ ఫేజ్ మెట్రో విస్తరణలో భాగంగా అడుగు ముందుకు పడడం లేదని.. నార్త్ హైదరాబాద్‌కు మెట్రో డిమాండ్ ఉన్నా దానిపై చర్చ చేయడం లేదని పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో హడావుడి చేసిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఏం మాట్లాడడం లేదన్నారు. అసలు మహానగరంపై అవగాహన ఉన్న మంత్రి కేబినెట్‌లో లేకుండాపోయారని తెలిపారు. ఎస్ఆర్‌డీపీ పనులపై సీఎంకు అవగాహన లేదన్నారు. జీహెచ్ఎంసీ విస్తరణ పచ్చి మోసమని.. పూర్తిగా అశాస్త్రీయ పద్ధతిలో మూడు ముక్కలు చేశారని పేర్కొన్నారు. ప్రజల అవసరాల కంటే ఆదాయం పైనే మక్కువ చూపిస్తున్నారని అన్నారు. జీహెచ్ఎంసీలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సచివాలయంలో సంక్షేమ శాఖలు, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్ శాఖల వారీ సమీక్షల్లో పాల్గొన్నారు. నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సంక్షేమ శాఖలకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు వేగవంతంగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్ భవనాలపైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శితో సమావేశమై నిర్ణయం తీసుకోవాలని గురుకుల సొసైటీ అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నందున, జిల్లా అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి తనిఖీలు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్‌ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడంతో భవిష్యత్‌లో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని, దీంతో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. వరి స్థానంలో పామాయిల్, పప్పుధాన్యాలు సాగు చేస్తూ, పంట నిల్వ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈసారి బడ్జెట్‌లో బీసీలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి, ఆర్థికావృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. త్వరలోనే ఆర్టీసీలో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మి కార్డులను అందిస్తామన్నారు.

## గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు అడ్డుకునేందుకు సోనియా, రాహుల్ కుట్రలు

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలు చేతులు కలిపారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారుట్రాన్స్‌షిప్‌మెంట్‌లో ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును ఇబ్బంది పెట్టడానికి, ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సోనియా గాంధీ గతంలో ఓ ఆంగ్ల పత్రికలో పూర్తి అబద్ధాలతో వాస్తవాలను వక్రీకరించారని మండిపడ్డారు. సోనియాగాంధీ చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని తేల్చుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గ్రేట్ నికోబార్ ఐలాండ్ ప్రాజెక్ట్ కు పచ్చజెండా ఊపిందన్నారు. ఒక ప్రకటనలో పేర్కొంటూ భారత భూభాగమైన నికోబార్ దీవుల్లో హిందూ మహాసముద్రం, పసిఫిక్ సముద్రాన్ని కలిపే అత్యంత కీలకమైన మలక్కా జలసంధి సమీపంలో ప్రాజెక్టు చేపడుతున్నట్లు తెలిపారు. బంగాళాఖాతంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వ్యూహాత్మక, ఆర్థిక, రవాణా హబ్‌గా అత్యంత కీలకమైన ఒక వాణిజ్య కేంద్రంగా తయారు చేయాలని ఈ ప్రాజెక్ట్ ను నిర్మించాలని లక్ష్యంగా మోడీ సర్కార్? పెట్టుకుంది. భారతదేశం ప్రస్తుతం ట్రాన్స్‌షిప్‌మెంట్ కోసం విదేశీ ఓడరేవులపై ఎక్కువగా ఆధారపడుతోంది. దీనిని కాస్త తగ్గించుకోవడానికి మలక్కా జలసంధికి సమీపంలో అంతర్జాతీయ ట్రాన్స్‌షిప్‌మెంట్ టెర్మినల్, అంతర్జాతీయ విమానాశ్రయం, విద్యుత్ ప్లాంట్, టౌన్‌షిప్‌ను నిర్మించడం ద్వారా ఈ ప్రాంతంపై పట్టుసాధించుకోవాలనుకుంటుందన్నారు.భారత్ వస్తు రవాణా కోసం విదేశీ ఓడరేవులపై ఎక్కువగా ఆధారపడుతుండటంతో గ్రేట్ నికోబార్ మెగా ఇన్‌ఫ్రా ప్రాజెక్టు ఎంతో మనకెంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ కు అడ్డంకులు సృష్టించేందుకు అంతర్జాతీయంగా, మన దేశంలోనూ చాలామంది ప్రయత్నించారని విమర్శించారు. ఒక వైపు ప్రధాని మోడీ వికసిత్ భారత్‌ను నిర్మించడానికి తన జీవితాన్ని అంకితం చేస్తుంటే, మరోవైపు చాలా మంది భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో అడ్డంకులు సృష్టించడానికి కృషి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. భారతదేశాన్ని, దేశ పురోగతిని వ్యతిరేకించే వారి కుట్రలు కుతంత్రాలు నెరవేరవని వీరి దుష్టబుద్ధి ప్రజలకు అర్థమైందన్నారు.

## దానం నాగేందర్ పై అనర్హత వేటు పడటం ఖాయం

కచ్చితంగా అనర్హత వేటు వేస్తారనే నమ్మకం తమకు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. దానం నాగేందర్ పార్టీ మారారని నిరూపించే అన్ని ఆధారాలను స్పీకర్ కు తాము అందజేశామని తెలిపారు. దానంపై వేటు వేసేందుకు ఇంతకంటే ఏమీ అవసరం లేదని చెప్పారు. 2024 మార్చి 15న దీపాదాస్ మున్షీ, రేవంత్ రెడ్డి సమక్షంలో దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారని ఆ పార్టీలో చేరారని తెలిపారు. 2024 మార్చి 21న కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎంపీ అభ్యర్థుల జాబితాలో సికింద్రాబాద్ అభ్యర్థిగా దానం నాగేందర్ పేరును ప్రకటించారని అన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దానం 4.29 లక్షల ఓట్లు పొందారని చెప్పారు. ఈ ఆధారాలన్నీ స్పీకర్ కు అందించామని తెలిపారు.ఒకవైపు రాజ్యాంగాన్ని బీజేపీ తుంగలో తొక్కుతోందని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారని... మరోవైపు తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తోందని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. దానం నాగేందర్ పై వేటు పడటం ఖాయమని... ఖైరతాబాద్ కు ఉపఎన్నిక రావడం కూడా ఖాయమని చెప్పారు. చివరకు న్యాయమే గెలుస్తుందని అన్నారు.

# ఈ నెల 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

అమలు చేస్తున్న పథకాలు, కేంద్ర ప్రభుత్వ స్కీములు, విధులు, నిధుల వినియోగం గురించి అవగాహన కల్పించనున్నారు. దీంతోపాటు వారు నిర్వహించాల్సిన విధుల గురించి అవగాహన కల్పించనున్నారు. శిక్షణకు సంబంధించిన సిలబస్‌ను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్(ఎన్ఐయూఎం) ఆధ్వర్యంలో రూపొందిస్తున్నట్టు తెలిసింది .మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్లకు ఇప్పటికే దశలవారీగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహనతోపాటు చేపట్టాలన్సిన జాగ్రత్తలు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. దీంతోపాటు గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు సైతం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మేయర్, డిప్యూటీ మేయర్లు/చైర్మెన్, వైస్ చైర్మెన్లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడానికి మున్సిపల్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. సీఎం అపాయింట్‌మెంట్ ఆధారంగా మార్చి మొదటి వారంలో నిర్వహించడానికి కసరత్తు చేస్తున్నది. శిక్షణ కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఫ్యూచర్ సిటీ సందర్శన కార్యక్రమాన్ని పెట్టే అవకాశాలు ఉన్నాయి. అక్కడ చేపట్టే కార్యక్రమాలను వివరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.త్వరలో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 28వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 23వ తేదీన మంత్రివర్గ సమావేశం అనంతరం బడ్జెట్ సమావేశాల తేదీని ప్రకటించనున్నారు. పది నుంచి పదిహేను రోజుల పాటు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా మంత్రులు, అధికారులతో సమావేశమై ప్రతిపాదనలను స్వీకరించారు.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.ఈసారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు.ఈసారి బడ్జెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బడ్జెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందిమంత్రి సెటైర్ వేశారు. పుష్ప సినిమా స్టైల్లో జవాబిచ్చారు.భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌కు తాను ప్రభుత్వ ఖర్చుతో వెళ్లలేదని, సొంత డబ్బులతోనే వెళ్లానని స్పష్టం చేస్తూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. వైసీపీ అనుకూల మీడియాలో వస్తున్న వార్తలను ఖండిస్తూ లోకేశ్ 'ఎక్స్' వేదికగా ఘాటు రిప్లై ఇచ్చారు."ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్?" అంటూ లోకేశ్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సొమ్ముతో విదేశీ ప్రయాణాలు చేశానన్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంపై చర్చకు వైసీపీ మళ్లీ పట్టుబడుతోంది.

## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది

ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు.ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు.కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.క్యాతనపల్లిలో ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపిస్తూ స్పష్టమైన తీర్పు ఇచ్చినా అధికార పార్టీ అడ్డదారిలో గెలిచేందుకు యత్నిస్తున్నది. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన రిటర్నింగ్ అధికారులు, పోలీసులు కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో పనిచేయడం దురదృష్టకరం. రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ కబ్జా రాజకీయం నడుస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. క్యాతనపల్లిలో ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి దళితనేత గొంతునొక్కుతున్నదని నిప్పులు చెరిగారు. బడుగు బలహీనవర్గాల గొంతుకగా ఉన్న దళితనేతను నోటీసు ఇవ్వకుండా, పోలీసులను ఉసిగొల్పి బందిపోటు మాదిరిగా అరెస్ట్ చేశారని, ఇది రేవంత్ సర్కార్ పిరికిపంద చర్యకు నిదర్శనమని తూర్పారబట్టారు.రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన మంత్రి వివేక్ క్యాతనపల్లిలో ఎన్నిక ప్రక్రియను శాసిస్తూ ప్రజాతీర్పును కాలరాస్తున్నారని బుధవారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. అక్కడ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపిస్తూ స్పష్టమైన తీర్పు ఇచ్చారని, కానీ కాంగ్రెస్ అడ్డదారిలో గెలిచేందుకు యత్నిస్తున్నదని విమర్శించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన రిటర్నింగ్ అధికారులు, పోలీసులు కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో పనిచేయడం దురదృష్టకరమని వాపోయారు. వారు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ విలువల పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిందని కేటీఆర్ విమర్శించారు. విధినిర్వహణను పక్కనబెట్టి అధికారపార్టీకి వంతపాడటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. క్యాతనపల్లిలో ప్రజాతీర్పును అపహాస్యం చేస్తూ బీఆర్ఎస్ నుంచి గెలిచిన అభ్యర్థులను కిడ్నాప్ చేయడం, అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బాల్కసుమన్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నేతలు, కార్యకర్తలపై వేధింపులను ఆపాలని పోలీసులను డిమాండ్ చేశారు. లేదంటే ఇప్పుడు అధికార పార్టీ, ముఖ్యమంత్రి, మంత్రి అడుగులకు మడుగులొత్తుతూ రాజ్యాంగ విలువలను మంటగలుపుతున్న ప్రతి ఒక్క పోలీసు అధికారి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదని విమర్శించారు. తొర్రూరు, జనగామ, జహీరాబాద్, క్యాతనపల్లిలో జరిగిన ఘటనలను చూస్తుంటే అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నదా? అనే అనుమానాలు కలుగుతున్నాయని తెలిపారు.

## మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తా

ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తామని తెలిపారు. తమ పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అవకాశం ఉందని అన్నారు. అయితే సిద్దిపేట మొదటి ప్రాధాన్యత అన్నారు.హైదరాబాద్‌లోని జాగృతి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వ సంస్థగా మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంతో బస్సుల ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని, దీంతో ఉద్యోగులపై పని ఒత్తిడి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే బస్ బాడీ బిల్డింగ్ యూనిట్‌ను కర్ణాటకలోని దావణగెరెకు తరలించి అన్యాయం చేశారని అన్నారు.స్వయంగా మహిళలే అసలు ఉచిత బస్సు పథకం ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తున్నారని కవిత తెలిపారు. ఉచిత బస్సుల కారణంగా మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలతో పాటు వికలాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ హయాంలో కార్మికులు 52 రోజుల పాటు సమ్మె చేస్తే యూనియన్లను రద్దు చేశారని ఆరోపించారు. కానీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. అధికారంలోకి వస్తే యూనియన్లను తిరిగి ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మాటను ఇప్పటి వరకు నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల కోసం ఈ నెల 24న తలపెట్టిన చలో సెక్రటేరియట్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారుక్రెడిట్ పాయింట్ల పేరుతో నర్సింగ్ సిబ్బందిని వేధింపులకు గురిచేయొద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.క్వాలిఫైడ్ నర్సుల రిజిస్ట్రేషన్ రెన్యూవల్‌కు ఐదేళ్లలో 150 క్రెడిట్ పాయింట్లు సాధించి ఉండాలని కొర్రీలు పెట్టడం సరికాదని పేర్కొన్నారు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఈ నిబంధనలు తెచ్చిన తర్వాత తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ వాటిపై కనీస అవగాహన కల్పించే ప్రయత్నాలు చేయలేదని గుర్తుచేశారు.తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో 80వేల మంది నర్సింగ్ సిబ్బంది తమ రిజిస్ట్రేషన్ల రెన్యూవల్‌కు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. క్వాలిఫైడ్ నర్సులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి ఐదేళ్లలో 150 గంటల కంటిన్యూయింగ్ నర్సింగ్ ఎడ్యుకేషన్ క్రెడిట్ అవర్స్ కలిగి ఉండాలనే నిబంధన తెచ్చినట్టు చాలా మందికి అవగాహన లేదని తెలిపారు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ తెచ్చిన ఈ కొత్త నిబంధనపై తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ అవగాహన కల్పించలేదని నర్సింగ్ సిబ్బంది వాపోయారని తెలిపారు. 150 రిజిస్ట్రేషన్లు రెన్యూవల్ చేస్తామంటూ తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ ఉత్తర్వులు ఇవ్వడం పూర్తిగా ఏకపక్షమేనని పేర్కొన్నారు. ఉద్యోగాలు చేస్తూ నర్సింగ్ సిబ్బంది నెలకు కనీసం రెండు కాన్ఫరెన్స్‌లకు హాజరయితే తప్ప నర్సింగ్ కౌన్సిల్ నిబంధనల మేరకు క్రెడిట్ పాయింట్స్ సాధించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ విధానంపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. అలాగే.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న నర్సులకు కనీస వేతనం రూ.20 వేలు అమలు చేస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నర్సింగ్ సిబ్బందిపై వేధింపులు ఆపకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఏఐ మనల్ని కాదు.. మనం ఏఐని శాసించాలి

ఈ కార్యక్రమంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్, యునైటెడ్ నేషన్స్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటేరస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఏఐపై తొలినాళ్లలో అనేక సందేహాలు వచ్చాయని.. నిప్పురవ్వను రాజేసిన యుగం నుంచి ఇప్పుడు ఏఐ యుగం వరకు మనిషి మేథస్సు ఎదిగిందన్నారు."ప్రపంచం ఆరో వంతుకు భారత్ ప్రాతినిధ్యం వహిస్తోంది. ఏఐ కేంద్రంగా భారత్ మారుతోంది. ఏఐ కంట్రోల్ మనిషిదే అయి ఉండాలి. ప్రపంచంలోనే అతిపెద్ద, చారిత్రాత్మక ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరుగుతోంది. కొత్త టెక్నాలజీ ఆవిష్కరణకు ఈ వేదిక దోహదం చేస్తుంది. ఏఐ విజన్‌తో పాటు, సామాజిక బాధ్యత కూడా చాలా ముఖ్యం. ఏఐ సమ్మిట్ నిర్వహణ భారత్‌కే కాదు.. దక్షిణాసియాకే గర్వ కారణం. యువత ఇప్పుడు ఏఐని ప్రయోజనకంగా ఉపయోగిస్తోంది. ఏఐ కూడా కత్తికి రెండు వైపుల పదునున్న అస్త్రం. భారత్‌కు యువత.. కొత్త శక్తి, ఆస్తిగా మారారు. ఏఐ టెక్నాలజీ వినియోగం, వాటి ఫలితాలపై తుది నిర్ణయం మనిషిదే అయి ఉండాలి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్, ఫిన్‌లాండ్ ప్రధాని పెటెరీ ఓర్పోతోపాటు సెర్బియా అధ్యక్షుడు అలెక్సాండర్ వుకిక్, ఎస్తోనియా అధ్యక్షుడు అలార్ కరీస్, కజకిస్తాన్ ప్రధానమంత్రి ఒల్జాస్ బెక్తెనోవ్, క్రొయేషియా ప్రధానమంత్రి అండ్రెజ్ ప్లెంకోవిక్‌తో వేర్వేరుగా సమావేశమయ్యారు. భారత్-యూరోపియన్ యూనియన్(ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)తో భారత్--ఈయూ సంబంధాల్లో సువర్ణ అధ్యాయం ప్రారంభమైందని, దీంతో ఇరుపక్షాల సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు సందర్భంగా ఈ భేటీలు జరిగాయి. ఆయా దేశాల అధినేతలతో సమావేశం అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. స్పెయిన్ అధ్యక్షుడు సాంచెజ్‌తో ఫలవంతమైన సమావేశం జరిగినట్లు వెల్లడించారు. భారత్-స్పెయిన్ మధ్య ద్వైపాక్షిక అంశాలతోపాటు స్నేహ సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించామని తెలిపారు. వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, అంతరిక్షం, పర్యాటకం, రక్షణ, టెక్నాలజీ తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారంపై అభిప్రాయాలు పంచుకున్నామని ఉద్ఘాటించారు. 2026వ సంవత్సరం భారత్--స్పెయిన్ భాగస్వామ్యానికి సాంస్కృతిక, పర్యాటక, కృత్రిమ మేధ(ఏఐ) సంవత్సరమని వివరించారు. ఇరుదేశాల ప్రజల మధ్య బంధం మరింత బలపడడం తథ్యమని చెప్పారు. స్పెయిన్ యూనివర్సిటీల నుంచి ప్రతినిధి బృందం భారత్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. భారత్--ఈయూ ఎఫ్‌టీఏ వల్ల స్పెయిన్‌తో ఆర్థిక భాగస్వామ్యంపై సానుకూల ప్రభావం కచ్చితంగా ఉంటుందని స్పష్టంచేశారు. ఇరుదేశాల ప్రజలకు నూతన అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. భారత్, ఈయూ మధ్య జనవరి 27న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా ఇరుపక్షాలు అభివర్?ణస్తున్నాయి. భారత్‌తో బలమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నామని స్పెయిన్ అధ్యక్షుడు సాంచెజ్ స్పష్టంచేశారు. ఇంపాక్ట్ ఏఐ సదస్సు విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేశారు. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కృత్రిమ మేధ(ఏఐ)ను ఉపయోగించుకోవడంపై దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని ఆయన తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'జరుగుతోంది. గురువారం ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సమ్మిట్ అని పేర్కొన్నారు.'ఏఐ సమ్మిట్ నిర్వహణ భారత్‌కే కాదు.. దక్షిణాసియాకే గర్వకారణం అవుతుంది. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది.

## ఇండియా కూటమి విచ్ఛిన్నమవుతోందని 'సామ్నా' కథనం చెబుతోంది

రామచందర్ రావు కామెంట్ చేశారు.కూటమిలో అంతర్భాగంగా ఉన్న పార్టీకి చెందిన 'సామ్నా' పత్రికే ఇండియా కూటమి గురించి ఇలాంటి కథనాన్ని ప్రచురించడం అందులోని అంతర్గత విభేదాలను బయటపెట్టిందని రామచందర్ రావు అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో 'వికసిత్ భారత్' నినాదంతో దేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని అన్నారు. దేశ ప్రజలు ఇండియా కూటమిని తిరస్కరిస్తున్నారని, రాబోయే రోజుల్లో పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.మహారాష్ట్రలోని శివసేన (యూబీటీ)కి చెందిన పత్రిక 'సామ్నా'లో వచ్చిన కథనంపై తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో నాయకత్వ మార్పు అవసరమని 'సామ్నా' పత్రికలో కథనం వచ్చిందని... ఆ కూటమి విచ్ఛిన్నమవుతుందనే విషయాన్ని సదరు కథనం స్పష్టంగా చెబుతోందని రాంచందర్ రావు అన్నారు. ఇవాళ ఉదయం జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలోని టీఎంసీ, డీఎంకే వంటి చిన్న పార్టీలు సైతం కూటమి నాయకత్వ మార్పును కోరుతున్నాయని... ప్రస్తుత నాయకత్వంపై భాగస్వామ్య పక్షాలకు నమ్మకం పోయిందనే విషయం దీంతో క్లియర్‌గా అర్థం అవుతోందని అన్నారు. కూటమిలో భాగంగా ఉన్న పార్టీ యూబీటీకి చెందిన 'సామ్నా' పత్రికే సొంత కూటమి గురించి ఇలాంటి కథనాన్ని ప్రచురించడం కూటమిలోని అంతర్గత విభేదాలను బయటపెట్టిందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో 'వికసిత్ భారత్' నినాదంతో దేశం అభివృద్ధిపథంలో దూసుకెళ్తోందని అన్నారు. దేశ ప్రజలు ఇండియా కూటమిని తిరస్కరిస్తున్నారని చెప్పారు. త్వరలో జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఎన్డీయే కూటమి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం చైనా రోబోడాగ్‌ను తాము అభివృద్ధి చేసినట్లుగా పేర్కొంటూ ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సదస్సులో నుంచి గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి ఉద్వాసన పలికింది. ఈ వివాదంపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సును అధ్వానంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భారత్ ప్రతిభను ప్రపంచానికి చూపకుండా పీఆర్ స్టంట్ చేస్తున్నారని ఆరోపించారు. భారతీయుల డేటాను అమ్మకానికి పెట్టి చైనా ఉత్పత్తులతో షో చేస్తున్నారని విమర్శించారు. చైనా అభివృద్ధి చేసిన రోబోలను మనవిగా చూపించి అవమానాలకు గురి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సమ్మిట్‌ను ఒక జోక్‌గా మార్చారని మండిపడ్డారు. భారతదేశం ప్రతిభను కనబర్చాల్సిన చోట ఈ తీరు దారుణమని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏఐ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా దేశాన్ని నవ్వులపాలు చేసిందని అన్నారు. చైనా రోబోలను మనవిగా ప్రదర్శించినందుకు ఆ దేశ మీడియా మనల్ని ఎగతాళి చేస్తోందని అన్నారు. ఇది దేశానికి నిజంగా ఇబ్బందికరమైన పరిణామమని అన్నారు.క్యాతనపల్లిలో మంత్రి వివేక్ నేరుగా ఎన్నికల ప్రక్రియను శాసిస్తూ అధికారులపై ఒత్తిడి తెస్తున్నాడని కేటీఆర్ అన్నారు.బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక దళిత నాయకుడిని, ముందస్తు నోటీసులు లేకుండా బందిపోట్ల మాదిరిగా అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనం అంటూ మండిపడ్డారు.పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయిందని విమర్శించారు. నిష్పక్షపాతంగా ఉండాల్సిన రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలీసులు కాంగ్రెస్ నాయకుల కళ్లసైగలకు తలొగ్గి పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాల్క సుమన్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలను, కార్యకర్తలను పోలీసులు వేధించడం ఆపాలని కేటీఆర్ అన్నారు. లేదంటే ఇప్పుడు అధికార పార్టీకి, మంత్రికి అడుగులకు మడుగులొత్తుతూ, అక్రమాలకు పాల్పడుతున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి భవిష్యత్తులో తగిన ప్రతిఫలం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.' కొంతమంది ఆనవాళ్లు చెరిపేస్తామని మాట్లాడుతున్నారు. జాతి మీద, జాతి గౌరవం మీద ఎవరు పడితే వాళ్లు మాట్లాడుతున్నారు. తెలంగాణ మట్టితో మమేకమైన వాడికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వాడికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి నడిచిన వాళ్లకి మాత్రమే జాతి అంటే ఏంటో, జాతి గౌరవం అంటే ఏంటో తెలుస్తుంది.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్



## కుల మత ప్రాంతాలకు అతీతం శివాజీ తత్వమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బాలానగర్ కు చెందిన జై శ్రీరామ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బాలనగర్ చౌరస్తా వద్ద నూతనంగా శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివాజీ అనంతర కాలంలో ధర్మం కోసం జరిగిన పోరాటాలకు ఆయన స్పూర్తిగా నిలిచారని కొనియాడారు. భారతదేశ చరిత్రలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం చత్రపతి శివాజీ చేసిన ధైర్యం పోరాటం సాహసం నేటి యువతకు స్పూర్తిగా కొనసాగుతున్నాయన్నారు. అన్నసంతర్పణ నిర్వహించారు. నిర్వాహకులను రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, ఆకుల నరేందర్ ముదిరాజ్, పుష్ప రెడ్డి,పులి శ్రీకాంత్ పటేల్, గోపిశెట్టి రాఘవేందర్, సతీష్ గౌడ్, శివ చౌదరి, మరియు జై శ్రీరామ్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19:** పేద ప్రజల పెన్నిధి, అన్నా అంటే నేనున్నా అనే అభివృద్ధి ప్రదాత, కూకట్‌పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా ఈరోజు ఉదయం శివానంద రిహబిలిటేషన్ సెంటర్ నందు సీనియర్ యూత్ ప్రెసిడెంట్ పాతూరి గోపి ఆధ్వర్యంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు చే కేకు కట్ చేసి , లెప్రసీ హోం లోని పేషంట్లందరికీ పాలు పండ్లు పంచి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిపి మాధవరం కృష్ణారావు కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, డివిజన్ సెక్రెటరీ వెంకటేష్ చౌదరి, సీనియర్ నాయకులు పవన్ రాజశేఖర్, గోనె శ్రీనివాసరావు, పులి మురళి, నాగేశ్వరరావు, బొట్టు విష్ణు, శ్యామ్, శరత్, ముత్యపాగ శ్రీనివాస్,అనిల్, రాజేష్ సాయి, ఆరోగ్య రెడ్డి,మోజెస్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సురేష్ గౌడ్ తిరుపతిరావు పృధ్విరాజ్, అనిత శ్రీపాల్, లక్ష్మీ రాజ్యం,సావిత్రి , లలిత,అనిత శారద, వందలాదిమంది కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్






**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్, మహాదేవపురం ప్రాంతాలలో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి ఈరోజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ .... ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని, సమాజంలో న్యాయం, ధర్మం కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు ప్రసాద్, మధుసూదన్, రఘు, సురేందర్, దేవరాజు, గంగారం, ప్రవీణ్, దిలీప్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, మోట శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బల్దియాపై గులాబీ జెండా ఎగరేస్తాం

### రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అన్ని స్థానాలు మనవే: మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి

### చందానగర్‌లో ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు



**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19 చందానగర్:** కూకట్‌పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను చందానగర్‌లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అభిమానుల కోలాహలం మధ్య నవతరెడ్డి పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే కృష్ణారావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొబ్బ నవతరెడ్డి మాట్లాడుతూ.. మాధవరం కృష్ణారావు లాంటి అనుభవజ్ఞుడైన నాయకుడి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కృష్ణారావు సమర్థవంతమైన నాయకత్వంలో, కార్యకర్తల కృషితో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లను కైవసం చేసుకుంటామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో గులాబీ పార్టీ సత్తా చాటేలా సైనికుల్లా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం అనంతరం వేడుకలకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం నిర్వాహకులు భారీ ఎత్తున భోజన ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువజన విభాగం నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పద్మావతి ప్లాజాలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19:** కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలోని పద్మావతి ప్లాజాలో మహారాష్ట్ర వీరపుత్రుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళ్యాణి శివ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ముందుగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశభక్తి నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మారుమోగింది. శివాజీ మహారాజ్ చూపిన ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం, స్వాభిమాన భావం గురించి పలువురు ప్రసంగించారు.యువతలో దేశభక్తి, స్వాభిమాన స్ఫూర్తిని నూరిపోసే మహనీయుడిగా శివాజీ మహారాజ్ నిలిచారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవ, భాస్కర్ తొట, శ్రీపతి, రాజేష్, హర్ష శ్రీ, సచిన్, వెంకట్, శివ బాబు, రాజా కుమార్, భారత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వెల్ఫేర్--వెల్‌నెస్ ఎక్స్‌పోకు విశేష స్పందన



**నిజం న్యూస్ హైదరాబాద్ ఫిబ్రవరి 19:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడోత్సవాల సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ వెల్ఫేర్ ఒ వెల్‌నెస్ ఎక్స్‌పోకు పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో సందర్శకులు ఎక్స్‌పోను సందర్శిస్తున్నారు. ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, ఫిట్‌నెస్ పరికరాలు, యోగా--వెల్‌నెస్ సేవలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, ఆధునిక పోలీసింగ్ టెక్నాలజీలకు సంబంధించిన పలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టాల్‌లో ఆధునిక ట్రాఫిక్ అమలు పరికరాలు, డ్రంకెన్ డ్రైవ్ గుర్తింపు యంత్రాలు, స్పీడ్ లేజర్ గన్స్, బాడీ ప్రొటెక్షన్ సామగ్రి వంటి పరికరాలను ప్రదర్శించి వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. జైలు శాఖ తయారు చేసిన ఉత్పత్తులు, ప్రత్యేక ఆపరేషన్ పరికరాలు, పోలీసింగ్‌లో ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరికరాల ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. పోలీస్ విధుల్లో ఉపయోగించే రక్షణ సామగ్రి, టెక్నాలజీ ఆధారిత పరికరాలపై సిబ్బంది, కుటుంబ సభ్యులకు ప్రత్యక్ష వివరణలు ఇస్తున్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం, జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్రీడోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన పోలీస్ కుటుంబాలకు ఉపయోగకరంగా మారిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఎక్స్‌పో శనివారం వరకు కొనసాగనుంది.

# యూపీఐ లావాదేవీలు రూ. 1000 దాటితే ఛార్జీలు కట్ అవుతాయా ఎన్‌పీసీఐ క్లారిటీ ఇదే!




**ఫిబ్రవరి 19 నిజం న్యూస్:** దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవానికి యూపీఐ ప్రధాన ఆధారం అయింది. ప్రస్తుతం ఎక్కువ మంది నగదు బదులుగా యూపీఐ సేవలనే ఉపయోగిస్తున్నారు. చిన్న కిరాణా దుకాణం నుంచి పెద్ద మాల్స్ వరకు ఎక్కడ చూసినా యూపీఐ చెల్లింపులు అందుబాటులో ఉన్నాయి. చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు -- రవాణా, షాపింగ్, బిల్లుల చెల్లింపులు అన్నీ సులభంగా పూర్తవుతున్నాయి. ఇటీవల సోషల్ మీడియాలో "రూ.1000 దాటితే యూపీఐ లావాదేవీలపై సర్వీస్ ఛార్జీలు వసూలు చేస్తారు" అనే వార్త వైరల్ అవుతోంది. ఈ ప్రచారంపై **National Payments Corporation of India** (ఎన్‌పీసీఐ) స్పందించింది. ఎన్‌పీసీఐ స్పష్టంచేసిన వివరాల ప్రకారం, వ్యక్తుల మధ్య (పీ2పీ), అలాగే వ్యక్తులు--వ్యాపార సంస్థల మధ్య (పీ2ఎమ్) జరిగే యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు లేవు. కేవలం బ్యాంక్ ఖాతా నుంచి మరో బ్యాంక్ ఖాతాకు డబ్బు పంపితే వినియోగదారులపై ఎలాంటి రుసుములు ఉండవు. కాబట్టి రూ.1000 దాటితే ఛార్జీలు కట్ అవుతాయన్న వార్త పూర్తిగా అసత్యమని తెలిపింది. అయితే ఈ గందరగోళానికి కారణం వాలెట్ లావాదేవీలే. పేటీఎం, ఫోన్‌పే, అమెజాన్ పే వంటి డిజిటల్ వాలెట్‌లలో డబ్బు జమ చేసి, ఆ వాలెట్ ద్వారా వ్యాపారులకు రూ.2000కు పైగా చెల్లింపులు చేస్తే కొన్ని సందర్భాల్లో రుసుములు ఉండవచ్చు. అయితే ఇది కస్టమర్‌పై కాకుండా వాలెట్ కంపెనీ--వ్యాపారి మధ్య జరిగే వ్యవహారం మాత్రమే. ప్రస్తుతం సాధారణ వినియోగదారులు రోజుకు గరిష్టంగా రూ.1 లక్ష వరకు యూపీఐ లావాదేవీలు చేయవచ్చు. కొన్ని ఆసుపత్రులు, విద్యాసంస్థలకు మాత్రం రూ.5 లక్షల వరకు చెల్లింపులు చేయడానికి అనుమతి ఉంది. డిజిటల్ చెల్లింపులు విస్తరిస్తున్న నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా యూపీఐ పిన్‌ను ఎవరితోనూ పంచుకోవద్దు. అనుమానాస్పద కాల్స్, లింకులు నమ్మకూడదు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకుండా అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని ఎన్‌పీసీఐ సూచిస్తోంది.

# శాంప్లింగ్ మజ్దూర్,డంప్ మెన్ / ట్రిప్ మెన్ జనరల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ నిమిత్తం వ్రాత ప్రాక్టికల్ పరీక్ష...!





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **ఫిబ్రవరి 19 స్ఫూర్తి న్యూస్**: ఏరియాలో ఖాళీగా ఉన్న 02 శాంప్లింగ్ మజ్దూర్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 104 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడం అయినది అందులో 92 మంది నిర్వహిస్తున్న వ్రాత పరీక్షకు హాజరుకావడమైనది, అలాగే 03 డంప్ మెన్ / ట్రిప్ మెన్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 10 మంది దరఖాస్తులు చేసుకున్నారు వారిలో ఈరోజు 09 మంది వ్రాత పరీక్షకు హాజరుకావడమైనది 09 జనరల్ అసిస్టెంట్ (హెమ్- హెమ్మి) పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 10 మంది దరఖాస్తులు చేసుకున్నారు వారిలో ఈరోజు (03) ముగ్గురు ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరుకావడమైనది.ఈ పరీక్ష నిర్వహణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి పర్యవేక్షణలో ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఆధ్వర్యంలో సంబంధిత విభాగాధిపతుల అధ్యక్షతన, జివిటిసి మేనేజర్ జి లక్ష్మణ్ సహకారంతో జివిటిసి, రుద్రంపూర్ నందు నిర్వహించుకోవడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి హాజరై ఈ వ్రాత పరీక్ష ఏర్పాటుచేసిన ఎగ్జామ్ పేపర్ ను ఎగ్జామ్ రాయడానికి వచ్చిన ఉద్యోగుల సమక్షంలో ఓపెన్ చేసి వారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు నిర్వహిస్తున్న వ్రాత పరీక్ష ప్రాక్టికల్ టెస్ట్ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ఉద్యోగులు ఎటువంటి ప్రలోభాలకు పోకుండా వారికిచ్చిన ఎగ్జామ్ పేపర్ ను కాపీ కొట్టకుండా రాయాలని అన్నారు. అలాగే జనరల్ అసిస్టెంట్ (హెమ్- హెమ్మి) ప్రాక్టికల్ టెస్ట్ కు వచ్చిన ఉద్యోగులకు బేస్ వర్క్ షాప్ వెంకటేష్ గని కోల్ మైన్స్ నందు డంపర్ వాహనం సంబంధిత హెవీ ఎర్త్ మూవింగ్ మిషనరీ లకు సంబంధించి రక్షణ తో కూడిన పని తీరు ఎలా చేయాలో అని వారికి ప్రాక్టికల్ టెస్ట్ లో ప్రశ్నలు అడిగారు అలాగే హేమ్ యొక్క పనితీరు విధానాలపై ప్రశ్నలు అడిగి సరైన సమాధానాలు హేమ్ పనికి తగిన ప్రావీణ్యం, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ పరీక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించినందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ పరీక్ష నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి తో పాటు ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, డిజిఎం( ఐఈడి) ఎన్ యోహాన్, . వెంకటేశ్వర్లు, డివై ఎస్ఈ ఏ ఉపేందర్ బాబు, జి.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఒ ఇంచార్జ్ క్వాలిటీ డిపార్ట్మెంట్ యు అభిలాష్, జి.వి.టి.సి కార్యాలయ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది,రాత పరీక్ష ఒ ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన భద్రాద్రి దివ్యాంగ విద్యార్థులు అందరికీ స్ఫూర్తిదాయకం.. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,**ఫిబ్రవరి 19 స్ఫూర్తి న్యూస్:** హైదరాబాద్ దోమలగూడలోని వ్యాయామ విద్యా కళాశాలలో జరిగిన దివ్యాంగ విద్యార్థుల రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ కేటగిరీలలో మొత్తం 16 మంది విద్యార్థులు పాల్గొనగా 11 మంది ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులను సాధించారు. బహుమతులు గెలుచుకున్న దివ్యాంగ బాలలను గౌరవ జిల్లా కలెక్టర్ గారు శ్రీ జితేష్ వి పాటిల్ గారు ×ణాజ నందు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కలెక్టరేట్లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న దివ్యాంగ చిన్నారులకు మెడల్స్ ని, సర్టిఫికెట్స్ ను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పథకాలను గెలుచుకున్న ఈ చిన్నారులు అందరికీ స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు తమ శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి బి. నాగలక్ష్మి , సెక్టోరియల్ అధికారులు యస్. కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్, సమ్మిళిత శిక్షకులు సిద్దయ్య, శ్రీరామ్, రామారావు, పద్మావతి, శుభకర్, నాగలక్ష్మి, జానకి, నాగశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
శుక్రవారం 20-02-2026



# లాలెట్టన్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు.. చిరు స్పెషల్ ట్వీట్ వైరల్!

చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ ను వరించింది. చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన విశేష సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేయడం జరిగింది. దీంతో పెద్ద ఎత్తున సెలబ్రిటీలు, అభిమానులు, సినీ ప్రేక్షకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సెప్టెంబర్ 20వ తేదీన శనివారం నాడు కేంద్ర సమాచార, ప్రసార శాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. బన్నీ ఫ్యాన్స్ కి మెంటల్ ఎక్కించే ట్రీట్..! దర్శకుడిగా.. నటుడిగా.. నిర్మాతగా భారతీయ చలన చిత్ర రంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారు మోహన్ లాల్. అద్భుతమైన ప్రతిభ వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అంటూ కేంద్రం కొనియాడింది. సెప్టెంబర్ 23వ తేదీన జరిగే 71 వ నేషనల్ ఫిలిం అవార్డ్స్ ప్రధానోత్సవంలో మోహన్ లాల్ ఈ అవార్డును అందుకోబోతున్నారు. 2023 సంవత్సరానికి గానూ మోహన్ లాల్ కి ఈ అవార్డు వరించినట్లు సమాచారం. ఇకపోతే మోహన్లాల్ కి ఈ అవార్డు లభించడంతో సినీ పరిశ్రమకు చెందిన ఎంతో మంది ప్రముఖులు అభినందనలు తెలియజేస్తూ సోషల్ మీడియా ద్వారా తమ అభిప్రాయాలను, ఆయనతో ఉన్న అనుబంధాలను పంచుకుంటున్నారు. రాజమౌళి తదుపరి హీరో బన్నీ! ఈ క్రమంలోనే మెగాస్టార్ చిరంజీవి కూడా మోహన్ లాల్ కి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాదు వీరిద్దరి ఫోటోని షేర్ చేస్తూ.. "నా ప్రియమైన లాలెట్టన్.. ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించబడినందుకు హృదయపూర్వక అభినందనలు. మీ అద్భుతమైన ప్రయాణం.. ఐకానిక్ ప్రదర్శనలు.. భారతీయ సినిమాను సుసంపన్నం చేశాయి. నిజంగా ఇది మీకు తగిన గుర్తింపు" అంటూ చిరంజీవి ట్వీట్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. చిరంజీవితో వెంకీమామ జతకట్టేది ఆ రోజే.. మరో సర్ప్రైజ్ ఏంటంటే? మోహన్ లాల్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన 'వృషభ' అనే సినిమాతో హీరోగా ప్రేక్షకుల ముందు రాబోతున్నారు. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాని నందకిషోర్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా టీజర్ ను కూడా మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఎక్స్ట్రార్డినరీ విజువల్స్ తో భారీ గ్రాఫిక్స్ తో వచ్చిన ఈ టీజర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. ఇందులో ఒక యోధుడి పాత్రలో మోహన్ లాల్ నటిస్తున్నారు. మరోవైపు ఇటీవల %బా%2 ఎంపూరాన్, తుడరుమ్, హృదయపూర్వం సినిమాలతో భారీ విజయాలను సొంతం చేసుకున్నారు. అంతేకాదు ఈ చిత్రాలతో వరుసగా రూ.50 కోట్ల క్లబ్లో చేరి హ్యాట్రిక్ అందుకున్న తొలి మలయాళ హీరోగా రికార్డు సృష్టించారు మోహన్ లాల్. ఇప్పుడు ఒక ఘనత తర్వాత మరో ఘనతను సాధిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఏది ఏమైనా మోహన్ లాల్ ఎప్పటికప్పుడు తన అద్భుతమైన ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకుంటున్నారని చెప్పవచ్చు.

# లెనిన్ అప్డేట్.. అసలు నిజం ఏంటి..?



మురళి కిషోర్ అబ్బూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ కలిసి నిర్మిస్తుంది. అక్కినేని అఖిల్ ఏజెంట్ తర్వాత లెనిన్ సినిమా చేస్తున్నాడు. మురళి కిషోర్ అబ్బూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ కలిసి నిర్మిస్తుంది. సినిమా ఎప్పుడు మొదలు పెట్టారో ఏమో కానీ టీజర్ తో సర్ ప్రైజ్ చేశారు. లెనిన్ టీజర్ లో అఖిల్ సరసన శ్రీలీల హీరోయిన్ గా నటించింది. ఐతే ఈమధ్య జరిగిన పరిణామాల వల్ల శ్రీలీల ఆ ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ అయ్యి భాగ్య శ్రీ బోర్స్ ఎంటర్ అయ్యిందని టాక్. ఐతే సినిమాకు కొన్ని ఎపిసోడ్స్ అవుట్ సరిగా లేదని రీషూట్ చేశారన్న టాక్ వచ్చింది. రాజమౌళి తదుపరి హీరో బన్నీ! అఖిల్ లెనిన్ పై రకరకాల వార్తలు.. మేకర్స్ నుంచి మాత్రం సినిమా గురించి ఎలాంటి అప్డేట్ రావట్లేదు. ఐతే లేటెస్ట్ టాక్ ప్రకారం లెనిన్ సినిమా 80 శాతం వరకు షూటింగ్ పూర్తైందట. మరో 20 రోజుల్లో సినిమా పూర్తి చేసి నవంబర్ లో రిలీజ్ ప్లానింగ్ ఉన్నారట. నవంబర్ 14న ఈ సినిమా రిలీజ్ ప్లానింగ్ ఉందని టాక్. రీషూట్స్, రిలీజ్ డేట్ అఖిల్ సినిమాకే ఇలా రకరకాల వార్తలు స్ప్రెడ్ అవుతాయి. ఐతే వీటిపై చిత్ర యూనిట్ నుంచి రెస్పాన్స్ వస్తుందని ఆశించినా వాళ్లు మాత్రం సైలెంట్ గా ఉంటున్నారు. లాలెట్టన్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు.. చిరు స్పెషల్ ట్వీట్ వైరల్! అఖిల్ ఏజెంట్ సినిమా తర్వాత దాదాపు రెండేళ్లు టైం తీసుకున్నాడు. సురేందర్ రెడ్డి డైరెక్షన్ లో వచ్చిన స్పై యాక్షన్ మూవీ ఏజెంట్. ఐతే ఆ మూవీ ఫ్లాప్ వల్ల అఖిల్ మళ్లీ అప్సెట్ అయ్యాడు. తను ఇంత కష్టపడుతున్నా సక్సెస్ రానందుకు ఫీల్ అవుతున్నాడు. ఆ టైం లోనే వినరో భాగ్యము విష్ణు కథ సక్సెస్ అందుకున్న మురళి కిషోర్ లెనిన్ స్టోరీతో అఖిల్ ని మెప్పించాడు. మాస్ హిట్ టార్గెట్.. లెనిన్ సినిమా కూడా లవ్ యాక్షన్ మూవీగా వస్తుంది. ఐతే ఈ సినిమా విషయంలో అక్కినేని ఫ్యాన్స్ డౌట్స్ కి ఆన్సర్ రావాల్సి ఉంది. అఖిల్ కూడా ఈమధ్య ఎక్కువగా బయట. కనిపించలేదు. ఆఫ్టర్ మ్యారేజ్ అఖిల్ బయటకు రావట్లేదు. మరి లెనిన్ సినిమా అనుకున్నట్టుగానే నవంబర్ 14న వస్తుందా లేదా అన్నది చూడాలి. అఖిల్ మాత్రం లేట్ అయినా కూడా లెనిన్ తో మాస్ హిట్ కొట్టాల్సిందే అన్న కసితో ఉన్నాడు. అఖిల్ సినిమాతో హీరోగా కెరీర్ మొదలు పెట్టిన అఖిల్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తో కమర్షియల్ సక్సెస్ అందుకున్నాడు. ఐతే ఆ సినిమా తర్వాత కెరీర్ గాడిన పడినట్టే అనుకోగా ఏజెంట్ తో మరో షాక్ తగిలింది. లెనిన్ సినిమా అఖిల్ మార్క్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా వస్తుంది. మరి సినిమాతో అఖిల్ అనుకున్న సక్సెస్ అందుకుంటాడా లేదా అన్నది చూడాలి.

# ఫ్యాన్స్ కు ట్రీట్ ఇవ్వనున్న భారీ ట్రైలర్లు




త్వరలోనే టాలీవుడ్ లో రాబోయే మూడు పెద్ద సినిమాలకు సంబంధించిన ట్రైలర్లు నెట్టింట సందడి చేయనున్నాయి. టాలీవుడ్ సినీ ఫ్యాన్స్ కు రానున్న రోజులు చాలా ఎగ్జైటింగ్ గా అనిపించనున్నాయి. త్వరలోనే టాలీవుడ్ లో రాబోయే మూడు పెద్ద సినిమాలకు సంబంధించిన ట్రైలర్లు నెట్టింట సందడి చేయనున్నాయి. వాటిలో మొదటిగా పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ఓజి సినిమా ట్రైలర్ రానుంది. సెప్టెంబర్ 21న జరగనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఓజి ట్రైలర్ రిలీజ్ కానుంది. ఓజి ట్రైలర్ పై భారీ అంచనాలు సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుండగా ఆల్రెడీ ఈ మూవీకి సంబంధించిన సెన్సార్ కూడా పూర్తైంది. రీసెంట్ గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఓజి యూఏ సర్టిఫికెట్ తెచ్చుకుంది. ఇప్పటికే ఓజిపై భారీ అంచనాలుండగా, ట్రైలర్ రిలీజయ్యాక ఓజిపై మరిన్ని అంచనాలు పెరిగే అవకాశముంది. ఇక సెప్టెంబర్ 22న కాంతార చాప్టర్1 ట్రైలర్ రిలీజ్ కానుంది. బన్నీ ఫ్యాన్స్ కి మెంటల్ ఎక్కించే ట్రీట్..! స్టార్ హీరోల చేతుల మీదుగా కాంతార ట్రైలర్ 2022లో బ్లాక్ బస్టర్ అయిన కాంతార సినిమాకు ఇది ప్రీక్వెల్ గా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు రిషబ్ శెట్టి దర్శకత్వం వహిస్తూ నటిస్తుండగా, కాంతార చాప్టర్1 పై అందరికీ భారీ అంచనాలున్నాయి. ట్రైలర్ తర్వాత ఆ అంచనాలు మరింత పెరిగే ఛాన్సుంది. దానికి తోడు ఈ ట్రైలర్ ను వివిధ భాషల్లో ప్రభాస్, హృతిక్ రోషన్, శివ కార్తికేయన్, పృథ్వీరాజ్ సుకుమారన్ రిలీజ్ చేస్తుండటంతో ట్రైలర్ కోసం కూడా అందరూ ఎంతో వెయిట్ చేస్తున్నారు. రాజమౌళి తదుపరి హీరో బన్నీ! కాంతార చాప్టర్1తో రాజా సాబ్ ట్రైలర్ ఇక ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హార్రర్ కామెడీ సినిమా ది రాజాసాబ్. ఈ సినిమా నుంచి మేకర్స్ రెండు ట్రైలర్లను రిలీజ్ చేయనుండగా, మొదటి ట్రైలర్ ను అక్టోబర్ 1న రిలీజ్ చేయనున్నారు. కాంతార చాప్టర్1 సినిమాతో పాటూ రాజా సాబ్ ట్రైలర్ ను రిలీజ్ చేయనున్నారు మేకర్స్. జనవరి 9న రాజా సాబ్ రిలీజ్ కానుండగా, చాలా ముందుగానే ట్రైలర్ ను రిలీజ్ చేసి తమ సినిమాకు పాన్ ఇండియా స్థాయిలో హైప్ ను తీసుకురావాలని చూస్తోంది చిత్ర బృందం. ఈ మూడు ట్రైలర్ల కోసం ఆడియన్స్ ఎంతో ఎగ్జైటింగ్ గా వెయిట్ చేస్తున్నారు.



# ఆండ్రియా ఈజ్ బ్యాక్.. లైవ్ పెర్ఫార్మెన్స్ తో అదరహో!



ఆండ్రియా జెరేమియా.. ప్రముఖ కోలీవుడ్ నటిగా, గాయనిగా తనకంటూ ఒక పేరు ప్రఖ్యాతలు సొంతం చేసుకున్న ఈమె తమిళ్, మలయాళం చిత్రాలలో ఎక్కువగా నటిస్తూ.. భారీ పాపులారిటీ అందుకుంది. 1985 డిసెంబర్ 21న తమిళనాడు చెన్నైలో జన్మించిన ఈమె మోడల్ గా కెరియర్ ను మొదలుపెట్టి.. నేపథ్య గాయనిగా పేరు దక్కించుకుంది. 'యుగానికి ఒక్కడు' సినిమాతో మంచి పేరు దక్కించుకున్న ఆండ్రియా.. ఆ తర్వాత హీరో సిద్ధార్థ్ తో కలిసి 'గృహం' అనే సినిమాలో చాలా బోల్డ్ సీన్లలో నటించి మతి పోగొట్టింది. తెలుగులో నేరుగా నాగచైతన్య, సునీల్ కాంబినేషన్లో వచ్చిన 'తడాఖా' సినిమాలో నటించి ఆకట్టుకుంది. రాజమౌళి తదుపరి హీరో బన్నీ! కమలహాసన్ విశ్వరూపం సినిమాతో మరింత పాపులారిటీ అందుకున్న ఈమె.. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటుంది. అంతేకాదు తన వ్యక్తిగత విషయాలను కూడా పంచుకునే ఆండ్రియా.. చాలా రోజుల తర్వాత మళ్లీ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చి అందరి దృష్టిని ఆకర్షించింది. అసలు విషయంలోకి వెళ్తే.. తమిళనాడు చెంగలపట్నం కట్టంకులతూర్ లో ఉన్న ఎస్ఆర్ఎమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీలో నిర్వహించిన "2025" ప్రోగ్రాంలో తన అద్భుతమైన పర్ఫామెన్స్ తో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో తన అద్భుతమైన గాత్రంతో లైవ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చి యువతను ఉర్రూతలూగించింది. సోల్ ఫుల్ వాయిస్ , ఎలక్ట్రిఫైయింగ్ ఎనర్జీతో తన పెర్ఫార్మెన్స్ తో వేరే లెవెల్ లో అదరగొట్టిందని చెప్పవచ్చు. ఇన్నాళ్ల తర్వాత మళ్లీ ఒక కాలేజ్ సందర్భంగా ఆండ్రియా ను ఇంత ఎనర్జిటిగ్ గా చూసేసరికి అభిమానులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. %సూశ్రీంశీ =ఝుం% - లాలెట్టన్ కు హృదయపూర్వక శు భాకాంక్షలు.. చిరు స్పెషల్ ట్వీట్ వైరల్! ఇక ఈవెంట్ కి సంబంధించిన ఫోటోలను తాజాగా ఆండ్రియా తన సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడంతో ఆండ్రియా ఈజ్ బ్యాక్ అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే ఇన్నాళ్లు తన గాత్రానికి అభిమానులను దూరం చేసిన ఈమె.. ఇన్నేళ్ల తర్వాత మళ్ళీ మైక్ పట్టి పాటలు పాడడంతో అభిమానులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.క ప్రస్తుతం ఎందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఆండ్రియా జెరెమియా విషయానికి వస్తే.." కన్నుమ్ కన్నుమ్ నోకియా" అనే పాటతో నేపథ్య గాయనిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. తమిళ్ చిత్రం 2007లో వచ్చిన 'పచ్చైకిలి ముత్తుచరం' అనే సినిమా ద్వారా నటిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యింది. ఈమె కుటుంబ నేపథ్యం విషయానికి వస్తే తమిళనాడులోని అరక్కోణంలో ఒక ఆంగ్లో ఇండియన్ కుటుంబంలో ఈమె జన్మించారు. ఈమె తండ్రి మద్రాస్ హైకోర్టులో న్యాయవాది. ఈమెకు ఒక చెల్లెలు కూడా ఉన్నారు.. 8 ఏళ్ల వయసులోనే క్లాసికల్ పియానో నేర్చుకున్న ఈమె.. 10 సంవత్సరాల వయసులో జాక్సన్ ఫైవ్ బృందంలో భాగమై సింగర్ గా పేరు సొంతం చేసుకుంది. రంగస్థలం నాటకాలలో కూడా పాల్గొన్న ఈమె ఉమెన్స్ క్రిస్టియన్ కాలేజీలో స్టూడెంట్స్ సెనేట్ అధ్యక్షురాలు కూడా..